క్లుప్తంగా

ప్రయాణికులకు సరిపడా బస్సులు నడపాలి



డిచ్‌పల్లి: ఇటీవల గ్రామీణ ప్రాంతాలకు తగ్గించిన, రద్దు చేసిన ఆర్టీసీ బస్సులన్నింటిని తిరిగి పునఃప్రారంభించి, ప్రయాణికులకు సరిపడ బస్సులను తిప్పాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం డిచ్‌పల్లి మండలకేంద్రంలో వారు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. సంధ్యారాణి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పేరిట మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు హర్షిస్తున్నామన్నారు. కానీ బస్సులు సరిపడ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంఘ సభ్యులు అమూల్య, లలిత, శాంత, విజయ, భూలక్ష్మి, రజియా, షబానా ఉన్నారు.

అన్నదాతలను ఆదుకోవాలి



సిరికొండ: వర్షాలకు పంట నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు సంఘ ప్రతినిధులు మంగళవారం తహసీల్దార్ రవీందర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. వర్షాలతో చనిపోయిన కుటుంబాలకు రూ. 25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ. 25వేలు నష్ట పరిహారం విడుదల చేయాలన్నారు.గంగారెడ్డి, బాగారెడ్డి, రాజన్న, నారాయణ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



ధర్పల్లి: మండలంలోని ఇంద్రానగర్ తండా, కేశరం, మరియాతండాల్లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఎంపీడీవో బాలకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను విధిగా ఎప్పటికప్పుడు తనిఖీ చేసి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రతి గ్రామంలో ఓటింగ్ శాతం పెరిగేలా ఓటర్లను చైతన్యం చేయాలని అధికారులకు సూచించారు.

పరీక్షలను మళ్లీ నిర్వహించాలి



నిజామాబాద్‌అర్బన్: జీజీ కాలేజీలో బ్యాక్‌లాక్ ప్రాక్టికల్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ భారత్‌రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. కొంతమంది విద్యార్థులు ప్రాక్టికల్స్ రాయకపోవడం, రికార్డ్స్ సబ్మిట్ చేయకపోవడంతో మెమోలలో ఫెయిల్ వస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా వారికి ఒక అవకాశం కల్పించి పరీక్షలు మళ్లీ నిర్వహించాలన్నారు. నాయకులు రాజేశ్వర్, ప్రిన్స్, దేవిక, వంశీ, మనోజ్, నిఖిల్ ఉన్నారు.

నేడు ఎంపీడీవో ఆఫీస్ ముట్టడి

సిరికొండ: జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల పరిషత్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమేష్ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడారు. ఎంపీడీవో కార్యాలయ ముట్టడిని కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. కార్మికులకు ప్రతి నెల క్రమం తప్పకుండా వేతనాలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు సాయారెడ్డి, కార్మికులు రాజలింగం, బొర్రన్న, రాజేశ్వర్, సాయిలు, బాలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాధాష్టమి వేడుకలు

నిజామాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని ఇస్కాన్ ఆలయంలో బుధవారం రాధాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఇందూర్ ఇస్కాన్ అధ్యక్షుడు రామనంద రాయ్ గౌరదాస్ ప్రభు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకృష్ణుడి అంతరంగిక శక్తి అయిన రాధారాణి అవతరించిన దినోత్సవం సందర్భంగా రాధాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఉదయం ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు, మహాహారతి, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించనున్నట్లు వివరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

పేకాట స్థావరంపై దాడి

ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని మూడో టౌన్ పీఎస్ పరిధిలోని దుబ్బ ప్రాంతంలో పేకాట స్థావరంపై దాడి చేసినట్లు ఎస్సై మహేశ్ మంగళవారం పేర్కొన్నారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేయగా వారి నుంచి రూ. 8,430 నగదు, ఐదు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.





వినాయక్‌నగర్‌లోని ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, రజక సంఘం నేతలు.. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి

సాక్షి నెట్‌వర్క్: తెలంగాణ రైతాంగ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మను ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలని వక్తలు అన్నారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నగరంతోపాటు అన్ని మండలాలు, గ్రామాల్లోని ఐలమ్మ విగ్రహాలు, చిత్రపటాలకు స్థానిక రజక సంఘ నాయకులు, వివిధ పార్టీల నేతలు, పలు సంస్థలు, సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు నేతలు మాట్లాడుతూ.. ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన పోరాటయోధురాలు, వీరనారి ఐలమ్మ అని పేర్కొన్నారు.



సారంగాపూర్‌లో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు



బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



సీపీఎం ఆధ్వర్యంలో..



జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



డిచ్‌పల్లి ఖిల్లా గ్రామంలో..



చిన్నవాల్గోట్‌లో..



ధర్పల్లిలో..



చంద్రాయన్‌పల్లి గ్రామంలో..



మోపాల్ మండలంలో..



బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

గణనాథుడికి ప్రత్యేక పూజలు



నగరంలో గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



గణేశ్ మండపంలో ఏర్పాటు చేసిన దీపారాధన

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొలువుదీరిన గణనాథులకు మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా మండపాల వద్ద నిర్వాహకుల ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అలాగే నగరంలోని వినాయక మండపాలను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా వేర్వేరుగా సందర్శించి, పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల నిర్వాహకులు వారిని సన్మానించారు. దుబాయ్‌లోని 'కంకోడియా కంపెనీ'లో పని చేస్తున్న జిల్లాకు చెందిన గల్ఫ్ కార్మికులు కంపెనీ వారి నుంచి అనుమతి తీసుకుని, శ్రీకృష్ణ యూత్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భజనలు చేస్తూ ఆనందంగా గడుపుతున్నారు. వినాయక చవితి వేడుకలు జరుపుకోవడం తమకెంతో ఆనందాన్ని కలిగిస్తుందని గల్ఫ్ కార్మికులు పేర్కొన్నారు.



మోపాల్‌లో అన్నదానం నిర్వహిస్తున్న యువకులు



మాజీ ఎమ్మెల్యే బిగాలను సన్మానిస్తున్న యువకులు



దుబాయ్‌లో పూజలు నిర్వహిస్తున్న జిల్లావాసులు



నగరంలో గణేశుడికి పంచ కడుతున్నట్లు ఉన్న శివపార్వతుల ప్రతిమలు



ఆర్య నగర్‌లో..



నగరంలోని బృందావనం కాలనీలో..



వినాయక్‌నగర్ కాలనీలో..

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటాం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మంద మకరందు అన్నారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం పోలీసు, రెవెన్యూ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ.. అక్రమ కట్టడాలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి వాటికి నోటీసులు జారీ చేయాలని అధికారులకు సూచించారు. ఇదివరకే నోటీసులు ఇచ్చిన భవనాలను పరిశీలించాలన్నారు. డ్రెయినేజీలు, చెరువులు, రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వాటిపై ప్రధానంగా దృష్టిసారించాలన్నారు. చెరువుల ఆక్రమణకు సంబంధించి రెవెన్యూ అధికారులతో ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, నార్త్, సౌత్ మండలాల తహసీల్దార్లు నాగార్జున, బాలరాజు, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంద మకరందు

రుణాలతోనే ఆర్థిక స్వావలంబన

డొంకేశ్వర్(ఆర్మూర్): బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలతోనే మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సాయాగౌడ్ అన్నారు. మంగళవారం డీఆర్డీవో కార్యాలయంలో జిల్లా సమాఖ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. బ్యాంకు లింకేజీ ద్వారా ఈ ఏడాది రూ.1,228 కోట్ల రుణాలకు గాను రూ.503 కోట్లు గ్రౌండింగ్ జరిగిందన్నారు. అలాగే స్త్రీనిధిలో రూ.211కోట్లకు రూ.78కోట్లు గ్రౌండింగ్ అయ్యిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్త్రీశక్తి కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని, మహిళా సంఘాలకు విరివిగా రుణాలు, యూనిట్లు అందించి ప్రోత్సహించాలని సూచించారు. ఏపీడీ రవీందర్, జిల్లా సమాఖ్య అధ్యక్షులు రాధ, తదితరులున్నారు.

సంక్షిప్తం

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

డిచ్‌పల్లి: మండలంలోని అమృతాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం గ్రామానికి చెందిన హెడ్‌కానిస్టేబుల్ కూరపాటి కేశవులు టై, బెల్ట్, బూట్లు, సాక్స్‌లు అందజేశారు. హెచ్‌ఎం పవన్‌కుమార్ కేశవులును సత్కరించారు. ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

తెలుగువెలుగు సమాఖ్య సంతాపం

నిజామాబాద్ రూరల్: విఖ్యాత కవి, అవధాన దాశరథి పురస్కార గ్రహీత డాక్టర్ ఆయాచితం నటేశ్వరశర్మ మృతిపట్ల తెలుగువెలుగు సమాఖ్య ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం తెలిపారు. సమాఖ్య ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. శర్మ మృతి ఇందూరు సాహితీ లోకానికే కాకుండా తెలుగు వారందరికి తీరనిలోటన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

సిరికొండ: మండల పీఆర్టీయూ నూతన కార్యవర్గాన్ని మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మోజీరామ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు, అసోసియేటివ్ అధ్యక్షుడిగా శంకర్, కార్యదర్శిగా సంతోష్, మహిళా ఉపాధ్యక్షురాలిగా స్వప్న ఎన్నికయ్యారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు



నిజామాబాద్ రూరల్/ఖలీల్‌వాడి: తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను మంగళవారం హైదరాబాద్‌లో జిల్లాకు చెందిన నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనకు వారు శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. నిజామాబాద్ రూరల్ మండల కాంగ్రెస్ నాయకులు, నగర యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎరుకల గిరిజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోనేరు సాయి కుమార్ ఉన్నారు.

కొజా కాలనీ స్థలంపై చర్యలు తీసుకోవాలి



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కొజా కాలనీలోని స్థలంపై తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ కైసర్ మంగళవారం మున్సిపల్ కమిషనర్ మకరంద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ స్థలానికి 2014లో ప్రహరీ నిర్మించేందుకుగాను రూ.15లక్షల నిధులు కేటాయించినా నేటివరకు నిర్మించలేదన్నారు. దీంతో కొందరు స్థలం కబ్జాకు యత్నిస్తున్నారన్నారు. కమిషనర్ విచారణ చేపట్టి, నిర్ణయం తీసుకుంటామని తెలిపినట్లు కైసర్ అన్నారు.

రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి





అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి.. నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి
- విద్యుత్‌శాఖ అధికారులతో సమావేశం

నిజామాబాద్ రూరల్: విద్యుత్ సరఫరాలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నగరంలోని కంఠేశ్వర్ బైపాస్‌లో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన విద్యుత్ శాఖ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టాలన్నారు. లోడ్ ఎక్కువగా ఉన్న సబ్‌స్టేషన్లను ప్రాంతాల వారీగా విడదీసి నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటుకు విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు పరిశీలించి, నివేదికను అందజేయాలని సూచించారు. డీఈ ఉత్తమ్‌గాడే, ఏడీ రఘు, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

తెయూకు వీసీని నియమించాలని వినతి..

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీకి వెంటనే నూతన వైస్-ఛాన్స్‌లర్ (వీసీ)ను నియమించాలని, క్యాంపస్‌లో ఇంజినీరింగ్ కోర్సులు ప్రవేశపెట్టాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పీడీఎస్‌యూ నాయకులు మంగళవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. నాయకులు ప్రిన్స్, దేవిక, వంశీ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని చీమన్‌పల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలోని సమస్యలను వారు ఎమ్మెల్యేకు వివరించారు. నాయకులు రాజేందర్‌రెడ్డి, అజయ్‌రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన సొసైటీ వైస్ చైర్మన్

జక్రాన్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి ప్రాథమిక సహకార సంఘం వైస్ చైర్మన్ బైరి లక్ష్మణ్ బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి వారికి పార్టీ కండువా వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. సాయిరెడ్డి, చిన్నసాయిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నర్సారెడ్డి, గంగారం, వంశీ పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం





గాంధీనగర్‌లో మాట్లాడుతున్న అంగన్‌వాడీ సిబ్బంది.. గన్నారం గ్రామంలో..

డిచ్‌పల్లి: నిత్యం పోషకాహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బుజ్జి అన్నారు. మండలంలోని నడిపల్లి జీపీ పరిధిలోగల గాంధీనగర్ కాలనీలో మంగళవారం పోషన్ అభియాన్ మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సరైన పోషకాహారం తీసుకోవాలన్నారు. అలాగే ప్రీ స్కూల్‌లో భాగంగా చిన్నపిల్లలకు ఏవిధంగా బోధన చేయాలనే అంశంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు యశోధ, సుశీల, అమీనా, భాగ్య ఉన్నారు.

ఇందల్వాయి మండలంలో..

ఇందల్వాయి: మండలంలోని గన్నారం ఆరోగ్య ఉపకేంద్రంలో మంగళవారం పోషణ మాసోత్సవాల్లో భాగంగా గర్భిణులకు ఆరోగ్య సిబ్బంది పోషకాహారం ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. గర్భిణులు నిత్యం పోషకాహారం తీసుకునేలా ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని హెచ్‌ఈవో శంకర్ సూచించారు. పోషకాహార లోపంతో పుట్టబోయే పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు.

చేవెళ్ల ఎంపీకి భగవద్గీత అందజేత



సుభాష్‌నగర్: నగరానికి విచ్చేసిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మంగళవారం మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి మంచాల జ్ఞానేందర్ భగవద్గీతను అందజేశారు. భగవద్గీతలను పంపిణీ చేస్తున్న జ్ఞానేందర్‌ను ఎంపీ అభినందించారు. అంతకుముందు మంచాల జ్ఞానేందర్ ఎంపీని సన్మానించారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ నేతలు ఉన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలోని గాజుల్‌పేట్ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనున్నట్లు ఏడీఈ ఆర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. బురుగుగల్లి, బడా బజార్, గురుద్వారా, గాజుల్‌పేట్ ప్రాంతాల్లో ఉదయం 9గం.ల నుంచి 11గం.ల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,300	వెండి (కిలో)	87,200
22 క్యారెట్స్	68,542		- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	15	30
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
చిక్కుడుకాయ	120	150	గోబిగడ్డ	20	40
కాకరకాయ	50	80	గోబిపువ్వు	30	50
వంకాయ	40	60	బీట్‌రూట్	30	50
పాలకూర	90	140	కరివేపాకు	40	60
మెంతికూర	90	140	చామగడ్డ	40	60
కొత్తిమీర	150	200	గోరుచిక్కుడు	30	50
పుదీనా	70	90	చిక్కుడుకాయ	50	90
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1: 35 చిన్నకథ(తెలుగు)-10.10; సరిపోదా శనివారం-12.55,7.15,10.25
- స్క్రీన్-2: గ్రేటెస్ట్(తెలుగు)-10.00,7.10, 10.35; 35 చిన్నకథ(తెలుగు)-1.30, 4.20
- స్క్రీన్-3: గ్రేటెస్ట్(తెలుగు)-12.40,4.10; 35 చిన్నకథ(తెలుగు)- 7.40,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: 35-చిన్నకథ(తెలుగు)-12.30; సరిపోతు శనివారం-3.35,10.30; స్త్రీ-2(హిందీ)-7.10
- స్క్రీన్-2: ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)-10.30,2.15,6.00,9.45
- స్క్రీన్-3: ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)-12.15; 35-చిన్నకథ(తెలుగు)-4.00, 7.05,10.10
- స్క్రీన్-4: స్త్రీ-2(హిందీ)-1.10,4.25,10.15; స్పీడ్-220(తెలుగు)-7.40

- లలితామహల్: సరిపోదా శనివారం (తెలుగు)
- దేవి: ది గోట్(తెలుగు)
- నటరాజ్: గబ్బర్‌సింగ్ (తెలుగు)
- విజయ్: 35 చిన్నకథ (తెలుగు)